క్లుప్తంగా

కేసముద్రం మున్సిపల్ కమిషనర్‌గా ప్రసన్నరాణి

కేసముద్రం: కేసముద్రం మున్సిపల్ కమిషనర్‌గా వరంగల్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. వరంగల్ ఆర్‌డీఎంఏ షాహిద్‌మసూద్ కేసముద్రం మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అదే విధంగా నూతనంగా ఏర్పాటైన ఇనుగుర్తి, సీరోలు మండల కేంద్రాల్లో ఎంపీడీఓ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధిశాఖ కమిషనర్ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు ఎంపీడీఓ ఆఫీస్ కోసం భవనాన్ని, అధికారులను, సిబ్బందిని ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు.

రూ.1,000,16 విరాళం



చిన్నగూడూరు: మండల కేంద్రంలోని ఆకేరు వాగు ఒడ్డున వెలసిన గంగమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం కోసం దాత డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ రూ.1,000,16లను యాదవ సంఘం కమిటీ నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రావుల రాంరెడ్డి, పిల్లి వీరన్న, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక



డోర్నకల్: స్థానిక జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి కొత్త నితీష్ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. నితీష్‌ను హెచ్ఎం బండి నర్సింహరావు, కోచ్ రవికుమార్ అభినందించారు.

ఉత్తమ వార్డెన్‌గా పద్మ



మహబూబాబాద్ అర్బన్: ములుగు జిల్లా ఏటూరునాగారం ఐటీడీఏలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవం వేడుకల్లో ఉత్తమ వార్డెన్‌గా మానుకోట జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల కళాశాల హాస్టల్ పద్మ ఐటీడీఏ పీఓ చిత్రమిశ్రా ప్రశంసపత్రాన్ని ఆదివారం అందజేశారు.

విజయవంతం చేయాలి

మహబూబాబాద్ అర్బన్: ఈనెల 29న మానుకోట జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద దొడ్డి కొమురయ్య సినిమా వాల్‌పోస్టర్ విడుదల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సినిమా నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ డోలి సత్యనారాయణ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో సోమవారం ఐక్య కుల, ప్రజ సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సక్రు, బండారు వెంకటరమణ, గుగ్గిల పీరయ్య, గుంజే హనుమంతు, మైస నాగయ్య, మురళీధర్‌స్వామి పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన ఏఎస్సై



మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కుంజ వెంకన్న ఏఎస్సైగా పదోన్నతి పొందగా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్‌ను సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేశారు.

31న పీడీఎస్‌యూ జనరల్ కౌన్సెలింగ్

మహబూబాబాద్ అర్బన్: ఈనెల 31న జిల్లా కేంద్రంలోని టీపీటీఎఫ్ కార్యాలయంలో ప్రగతిశీల ప్రజాస్వామ్యం విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) జనరల్ కౌన్సెలింగ్‌ను విజయవంతం చేయాలని సంఘం జిల్లా నాయకులు బి.దేవేందర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు వినేష్, ప్రకాష్, సాగర్, ప్రవళిక, అనుష పాల్గొన్నారు.

నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు

నెహ్రూసెంటర్: రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని విద్యుత్‌శాఖ ఎస్ఈ జె.నరేష్ సోమవారం తెలిపారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఈ నెల 29వ తేదీ నుంచి సర్కిల్ పరిధిలో నోడల్ అధికారులు పర్యటించి విద్యుత్ సమస్యలను సమీక్ష సమావేశాలు నిర్వహించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

బడి బయట పిల్లల సర్వే

- 6నుంచి 19ఏళ్లలోపు దివ్యాంగులు, పిల్లల గుర్తింపు
- ఈనెల 31వరకు గడువు
- బడికి పంపేందుకు ప్రభుత్వం చర్యలు



ఇంటింటి సర్వే చేస్తున్న సీఆర్పీలు

మహబూబాబాద్ అర్బన్: బాల కార్మికులు, 19 సంవత్సరాల లోపు సాధారణ పాఠశాలలో చేరి చదువుకోవాల్సిన వయస్సు పిల్లలది. ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో బడిబయట పిల్లలను గుర్తించేందుకు సీఆర్పీలు ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నారు. జిల్లాలో ప్రాథమిక పాఠశాలు 676, యూపీఎస్ 120, ఉన్నత పాఠశాలలు 102, ప్రైవేట్ పాఠశాలలు 127, కస్తూర్బా పాఠశాలలు 15 ఉన్నాయి. సుమారు 98,891 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. ఈనెల 25 వరకు బడి బయట పిల్లలతోపాటు, మధ్యలో బడి మానేసిన పిల్లల వివరాలను సేకరించేందుకు సీఆర్పీలు సర్వే చేపట్టారు. గతంలో 6–14 ఏళ్లలోపు ఉన్న పిల్లలను మాత్రమే బడిబయట పిల్లలుగా గుర్తించేవారు. ప్రస్తుతం 14 ఏళ్లలోపు ఉన్నవారితో పాటు 15–18 ఏళ్లలోపు ఉండి మధ్యలో చదువు మానేసిన వారిని సైతం గుర్తించి వారికి విద్యను అందించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

గత ఏడాది 6 నుంచి 14ఏళ్లలోపు ఉన్న పిల్లలను 242 మందిని గుర్తించారు. 15నుంచి 19 ఏళ్లలోపు వారు 99 మందిని గుర్తించిగా అందులో 52 మందితో సార్వత్రిక విద్యను అందించేలా చర్యలు తీసుకున్నారు. సీర్పీలు సర్వేలో గుర్తించిన బడిబయట పిల్లలను గత సంవత్సరం 329 మందిని గుర్తించారు. ఈ విద్యా సంవత్సరం ఎంత మందిని గుర్తిస్తారో ఎదురు చూడాలి. ఏ మేరకు విద్యాబుద్ధులు అందించేందుకు చర్యలు తీసుకుంటారనేది వేచి చూడాలి.

అక్షరాస్యత శాతం పెంచుతాం..



తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి తప్పనిసరిగా పంపించాలి. మధ్యలోనే బడి మానేసిన విద్యార్థులకు ఓపెన్ విద్య ద్వారా అవకాశం కల్పిస్తాం. చదువులో వెనకబడిన ఈ జిల్లాలో అక్షరాస్యత శాతం పెంచేందుకు అన్ని విధాల కృషి చేస్తాం.

– ఏ.రవీందర్‌రెడ్డి, డీఈఓ

అండర్ పాస్ వినియోగంలోకి తేవాలి



అండర్ పాస్‌ను పరిశీలిస్తున్న అజయ్‌సారథిరెడ్డి

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి సిగ్నల్ కాలనీ వద్ద ఉన్న రైల్వేఅండర్ పాస్‌ను వినియోగంలోకి తేవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బి.అజయ్ సారథిరెడ్డి రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. అండర్ పాస్ మూసివేయడం ద్వారా స్థానిక ప్రజలు ఆరునెలల నుంచి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, ఎండి.ఫాతిమా, నాంచారి దాసు, లాలు, వెంకన్న, ఉప్పలయ్య, శ్రీను, ప్రమీల, నాగేశ్వరరావు, యాకయ్య, సందీప్, హరీశ్, అన్నపూర్ణ, సైదులు, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు సంక్షేమ పథకాలు



కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న శ్రీరంగారెడ్డి

మరిపెడ రూరల్: కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు సంక్షేమ పథకాలు అమలు సాధ్యమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నూకల శ్రీరంగారెడ్డి అన్నారు. సోమవారం మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు 60 మంది శ్రీరంగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పాల కాపాడుకుంటామని, అందుకు పార్టీ బలోపేతం కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గోపి మధుసూదన్, ఉపాధ్యక్షుడు అర్వపల్లి బిక్షం, మాజీ సర్పంచ్ అనూషవెంకన్న పాల్గొన్నారు.

నమ్మించి గోల్డ్‌చైన్ చోరీకి యత్నం



దొంగకు దేహశుద్ధి చేస్తున్న స్థానికులు

కేసముద్రం: ఓ బంగారం దుకాణానికి వెళ్లిన ఓ యువకుడు తనకు గోల్డ్ చైన్ కావాలని షాపు యజమానిని నమ్మించి, మాటల్లో పెట్టి గోల్డ్‌చైన్‌తో పరారీకి యత్నించాడు. దీంతో స్థానికులు అతడిని పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈసంఘటన మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై మురళీధర్‌రాజు తెలిపిన వివరాల ప్రకారం.. కేసముద్రంస్టేషన్‌లోని గాయత్రి జ్యూవెల్లర్స్ షాప్‌లోకి, ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన పిట్టల సాయి అనే యువకుడు వెళ్లి, తనకు గోల్డ్ చైన్ కావాలని షాపు యజమానిని నమ్మించాడు. దీంతో అతడికి తులంన్నర గోల్డ్ చైన్‌ను చూపించగా, ఎలా ఉందో చూస్తానని చైన్‌ను తీసుకుని అద్దం వద్దకు వెళ్లినట్లే వెళ్లి, చైన్‌తో అక్కడి నుంచి పరారయ్యాడు. ఒక్కసారిగా అవాక్కైన షాపు యజమాని అతడి వెంట కేకలు పెడుతూ, కొంతదూరం వరకు పరుగెత్తాడు. తర్వాత గమనించిన స్థానికులు అతడిని వెంబడించి పట్టుకుని దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. షాపు యజమానికి బోగోజు వేణుగోపాలచారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

దాతల సహకారంతో మధ్యాహ్న భోజనం



మధ్యాహ్న భోజనం ప్రారంభిస్తున్న దాతలు

కేసముద్రం: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో కళాశాల అధ్యాపకులు, దాతల సహకారంతో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ అజీజ్‌బేగ్ మాట్లాడుతూ.. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడంతోపాటు, ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించి విద్యా ప్రమాణాలను పెంపొందించి ఉత్తమ ఫలితాల సాధన కోసం ఇట్టి కార్యక్రమాన్ని 30రోజులపాటు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంతరావు, హరికృష్ణ రైస్ ఇండస్ట్రీస్ వ్యాపారులు కృష్ణమూర్తి , తదితరులు పాల్గొన్నారు.

దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తుల అరెస్ట్

బయ్యారం: మండలంలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇరువురు వ్యక్తులను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు గార్ల–బయ్యారం సీఐ రవికుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చోక్లాతండాలోని ఆంజనేయస్వామి ఆలయంలోని ఆంప్లిఫైర్‌ను ఈనెల 20న దొంగలించారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం బయ్యారంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా మండలంలోని జగ్నితండాకు చెందిన అజ్మీర వీరన్న, బాలాజీపేటకు చెందిన ధరావత్ ప్రవీణ్‌లు ద్విచక్ర వాహనంపై అంప్లిఫైర్‌ను తీసుకొని వెళ్తుండగా ఎస్సై తిరుపతి విచారించారు. దీంతో తాము దొంగతనం చేసి విక్రయించేందుకు అంప్లిఫైర్‌ను తీసుకెళ్తున్నట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. వీరిలో అజ్మీర వీరన్న గతంలో మండలంలోని ఉప్పలపాడు ఉన్నత పాఠశాలలో 75 ఇంచుల టీవీని దొంగలించి హైదరాబాద్‌లో విక్రయించినట్టు సీఐ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సై తిరుపతి పాల్గొన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో గృహోపకరణాలు దగ్ధం

గార్ల: విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ప్రమాదవశాత్తు ఇంట్లో గల రూ.లక్ష విలువ గల గృహోపకరణాలు దగ్ధమైన సంఘటన సోమవారం గార్లలో చోటుచేసుకుంది. గార్లలోని తహసీల్దార్ కార్యాలయం బజారులో గల బత్తుల వెంకన్న ఉదయాన్నే ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి కూలీ పనులకు వెళ్లాడు. మధ్యాహ్నం ఇంటి నుంచి పెద్దశబ్దం వచ్చి మంటలు వ్యాపించడంతో ఇరుగుపొరుగు వారు చూసి ఇంటితాళం పగులగొట్టి వెళ్లి చూడగా ఇంట్లోని ఫ్రిజ్‌తోపాటు గృహోపకరణాలు పూర్తిగా కాలిపోయాయి. ఫైరింజన్ వచ్చి మంటలార్పింది. సంఘటనా స్థలాన్ని తహసీల్దార్ రవీందర్ సందర్శించారు.

కాపర్ వైరు చోరీ

బయ్యారం: మండలంలోని భీమ్లాతండా సమీపంలోని వ్యవసాయ భూముల వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్‌వైరును గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి చోరీకి పాల్పడ్డారు. సుమారు రూ.లక్ష విలువైన కాపర్‌వైరును ఎత్తుకెళ్లారు. విద్యుత్‌శాఖ ఏఈ సుమన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జ్వరంతో విద్యార్థి మృతి

గార్ల: గార్ల పంచాయతీ పరిధిలోని పూమ్యాతండాకు చెందిన విద్యార్థి గూగులోత్ రమేష్(16) జ్వరంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. మృతుడు ఖమ్మంలోని సెంచరీ స్కూల్లో 9వ తరగతి చదువుతున్నాడు. మృతుడి తండ్రి 8ఏళ్ల క్రితం మృతిచెందగా, ఇప్పుడు కుమారుడు మృతిచెందడంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

మొక్కుబడిగా సామాజిక తనిఖీ గ్రామసభలు

మరిపెడ రూరల్: మండలంలో మూడు రోజులుగా మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంపై నిర్వహిస్తున్న సామాజిక తనిఖీ గ్రామ సభలు మొక్కుబడిగా కొనసాగుతున్నాయి. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో సామాజిక తనిఖీ బృందాల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. హైదరాబాద్‌లో ఉన్న వారికి సైతం అకౌంట్లో ఉపాధి హామీ డబ్బులు వేసినట్లుగా గ్రామసభల్లో వెలుగులోకి వచ్చాయి. ప్రభుత్వ నిధుల దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

మినీ బ్యాంకుల పేరుతో దోపిడీ

కొత్తగూడ: మినీ బ్యాంకుల పేరుతో కొత్తగూడ, గంగారం మండలాల్లో అమాయక ఆదివాసీలను దోపిడీ చేస్తున్నారని తుడుందెబ్బ రాష్ట్ర నాయకుడు ఆగబోయిన రవి ఆరోపించారు. సోమవారం ఆయన మాట్లాడారు. మండలంలో ఇండియన్ బ్యాంకు ఒక్కటే ఉండటంతో ఇక్కడి ప్రజలు ఆధార్ నంబర్‌తో డబ్బులు డ్రా చేసుకునేందుకు ప్రైవేట్ వ్యక్తులపై ఆధార పడాల్సి వస్తోందన్నారు. ఇదే అదనుగా పదివేల రూపాయలకు రూ.200 కమీషన్ తీసుకుంటున్నారని తెలిపారు. అదే కాకుండా చదవు రాని అమాయకులను చూసి ట్రాన్సక్షన్ ఫెయిల్ అయిందని, మరోసారి డ్రా చేసి ఒక్కసారి డబ్బులు ఇచ్చి మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. వీరిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు.

సంక్షిప్త సమాచారం

పాఠశాలకు గేటు బహూకరణ

మహబూబాబాద్ రూరల్: మండలంలోని కొమ్ముగూడెం ఎంపీపీఎస్ పాఠశాలకు గ్రామస్తులు ధరావత్ లక్ష్మాకాంతి దంపతులు వారి తల్లిదండ్రులు హంక్యాలాలి జ్ఞాపకార్థం రూ.15వేల విలువ గల ఇనుప గేటును సోమవారం బహూకరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శివలక్ష్మి, ఉపాధ్యాయుడు సోమ రవి, దాత కుమారుడు ధరావత్ వీరన్న పాల్గొన్నారు.

మంద కృష్ణకు గుర్తింపు ఇచ్చిన కేంద్రం

కొత్తగూడ: మంద కృష్ణమాదిగకు పద్మశ్రీ ప్రకటించి కేంద్ర ప్రభుత్వ తగిన గుర్తింపు ఇచ్చిందని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మిడుతపల్లి యాకయ్య అన్నారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు అనిల్, ప్రేమ్‌సాగర్, వెంకన్న, శంకర్, రాయుడు, రవి పాల్గొన్నారు.

కవికి సన్మానం

డోర్నకల్: కవుల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక బ్రిలియంట్ పాఠశాలలో సోమవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కవిని సన్మానించారు. మన్నెగూడెం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు, కవి విత్తనాల సుధాకర్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ ఎక్సటెన్సియల్ కోఆర్డినేటర్ పుట్టా హరికిషన్‌రెడ్డి, డీసీలు డాక్టర్ కరుణాకర్‌రెడ్డి, మధుసుదన్, హెచ్‌ఎం అప్పరాబేగం పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ

గంగారం: మండలంలోని అన్ని గ్రామాల్లో దుప్పట్లను సోమవారం ఎస్సై రవి కుమార్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

టీషర్టుల పంపిణీ

మహబూబాబాద్ రూరల్: సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఏఐకేఎంఎస్ నేత, అమరుడు కామ్రేడ్ దేశెట్టి రామచంద్రయ్య జ్ఞాపకార్థం పోనుగొడు దుప్పు కళాబృందం సభ్యులకు మండలంలోని రెడ్యాల గ్రామానికి చెందిన రామచంద్రయ్య కుమారుడు, ప్రజాగాయకుడు దేశెట్టి ప్రవీణ్ కుమార్ సోమవారం టీషర్టులను బహూకరించాడు.

పాకాలేటిలో మొసళ్ల కలకలం..!

బయ్యారం: మండలంలోని బయ్యారం–కురవి మండలాల సరిహద్దులోని పాకాలేటిలో రెండు మొసళ్లు కనపడ్డాయనే సమాచారం స్థానికంగా కలకలం సృష్టించాయి. సోమవారం బయ్యారం–బంచరాయితండా గ్రామాల నడుమ రహదారిపైన ఉన్న బ్రిడ్జి కింది భాగంలో రెండు మొసళ్లు కనపడి ఆ తరువాత నీళ్లలోకి వెళ్లాయని పలువురు పేర్కొన్నారు. దీంతో రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు అవసరం

తొర్రూరు రూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు అవసరమని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ తెలిపారు. మండలంలోని మాటేడు గ్రామానికి చెందిన పలువురు సోమవారం న్యూడెమోక్రసీ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఆలకుంట్ల సాయిలు, గోపన్న, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కాల్వలో పడి గేదెలు మృతి

కేసముద్రం: ప్రమాదవశాత్తు ఎస్సారెస్పీ కాల్వలో పడి 5గేదెలు మృతి చెందిన సంఘటన ఇనుగుర్తి మండలంలోని తారాసింగ్‌తండాజీపీ సమీపంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన జాటోత్ శ్రీను అనే రైతుకు చెందిన 4 గేదేలు, జాటోత్ జవహర్‌లాల్ అనే రైతుకు చెందిన ఒక గేదె మేతకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో దాహం కోసం ఎస్సారెస్పీ కాల్వలో గేదెలు దిగాయి. నీటి ప్రవాహానికి మునిగిపోవడంతో 5 గేదేలు మృత్యువాత పడ్డాయి. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు వేడుకున్నారు.

జయప్రదం చేయండి

బయ్యారం: ఈనెల 31న మహబూబాబాద్‌లో నిర్వహించనున్న పీడీఎస్‌యూ జిల్లా జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని సంఘం జిల్లా నాయకులు సిద్దు పిలుపునిచ్చారు. సోమవారం బయ్యారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. నాయకులు వినేష్, మహేందర్, ప్రవంతి పాల్గొన్నారు.

ట్రై సైకిళ్ల అందజేత

నెల్లికుదురు: ఇనుగుర్తి మండలం లక్ష్మీపురం గ్రామంలో నడవలేక ఇబ్బందులు పడుతున్న ఇద్దరు దివ్యాంగులకు గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు చిర్రగోని కిరణ్‌గా ఆదివారం ట్రైసైకిళ్ళు అందించారు. గ్రామానికి చెందిన పిల్లలమర్రి కవిత, దాసరి ధర్మయ్యలకు దాతల సహకారంతో రూ.16వేలతో ట్రైసైకిళ్లు అందించాడు.

తాజుద్దీన్‌బాబా జయంతి వేడుకలు

డోర్నకల్: స్థానిక ఉస్మానియా మసీదులో సోమవారం సయ్యద్ మహ్మద్ తాజుద్దీన్‌బాబా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం లంగారే ఆమ్(అన్నదానం) కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో యాకూబ్‌పాషా, మున్నా, సయ్యద్ అహ్మద్, ఆజీం, మజీద్ గురువు సుల్తాన్ పాల్గొన్నారు.

హామీల అమలుపై నిలదీయాలి

తొర్రూరు రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందని, దానిపై కాంగ్రెస్ నేతలను నిలదీయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని కంఠాయపాలెం గ్రామంలో ఇటీవల బీజేపీ నాయకుడు గోనె మహేష్ తల్లి మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను సోమవారం బీజేపీ నాయకులు పరామర్శించారు. వారికి బియ్యం అందించారు. బీజేపీ మండల అధ్యక్షుడు గట్టు రాంబాబు, అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్, జిల్లా నాయకులు రచ్చ కుమార్, పల్లె కుమార్, విష్ణు పాల్గొన్నారు.


బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు భవానినగర్ తండాలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కనకపూడి విమల కుటుంబాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ గుగులోతు వెంకట్ నాయక్, జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ బోడ రవినాయక్, మాజీ వార్డ్ కౌన్సిలర్ భూక్య లక్ష్మి, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు గాడిపెల్లి వెంకన్న సోమవారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి 50కిలోల బియ్యం అందజేశారు.

మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు సన్మానం

చిన్నగూడూరు: ఇటీవల పద ట విరమణ పొందిన మరిపెడ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, డోర్నకల్ మున్సిపల్ కౌన్సిలర్లు మండలంలోని ఉగ్గంపల్లి మంచ్యాతండాలో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో రెడ్యాను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆయూబ్‌పాషా, భిక్షం రెడ్డి, కత్తెరసాల విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

పాస్‌బుక్ రద్దు చేయాలి



గార్ల: మండలంలోని ముల్కనూరు గ్రామంలో ఎల్లంకి ఇస్తారి ఇనామ్ భూమిని అక్రమంగా పట్టా చేసుకున్న మహిళా రైతు పట్టాను రద్దు చేయాలని కోరుతూ జంపాల విశ్వ సోమవారం తహసీల్దార్ రవీందర్‌కు ఫిర్యాదు చేశాడు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముల్కనూరు గ్రామంలో మంగళి వృత్తిని కొనసాగిస్తున్న మాతాతకు నైజాం నవాబుల పాలనలో 2.09 ఎకరాల భూమిని ఇనామ్‌గా ఇచ్చారన్నారు. ఇట్టి భూమిని అదే గ్రామానికి చెందిన ఓ రైతు 2018 సంవత్సరంలో అక్రమంగా పట్టా చేయించుకున్నాడని పేర్కొన్నారు. ఇట్టి భూమి విషయంపై తెలంగాణ రాష్ట్ర ఉప లోకాయుక్తాలో కేసు వేయగా, ముల్కనూరు ఏజెన్సీ ప్రాంతంలో ఇనామ్ భూమి బదాలయింపు చెల్లదని ఉప లోకాయుక్తా తీర్పు ఇచ్చినట్లు, ఇట్టి తీర్పు కాపీని తహసీల్దార్‌కు అందజేసినట్లు ఆయన వెల్లడించారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



మహబూబాబాద్: డీటీ నాగరాజుకు వినతిపత్రం ఇస్తున్న సంఘం నాయకులు

మహబూబాబాద్/గూడూరు/నెల్లికుదురు/నర్సింహులపేట/ మరిపెడ/కురవి/పెద్దవంగర: సీపీఎస్, యూపీఎస్‌లను రద్దు చేయాలని పీఆర్టీయు జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ డిమాండ్ చేశారు. పీఆర్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో డీటీ నాగరాజుకు వినతిపత్రాన్ని అందచేశారు. ఈసందర్భంగా బద్రినారాయణ మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్‌చేశారు. సీపీఎస్ రద్దు చేసేంత వరకు పీఆర్టీయూ ఉద్యమిస్తుందన్నారు. కార్యక్రమంలో రామోజీ, సుజాత, గీత, నాగరాజు, కౌసల్య, విజయ్, మధు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా మాసోత్సవాల ర్యాలీ



మహబూబాబాద్: అవగాహన కల్పిస్తున్న అధికారి సాయిచరణ్



గార్ల: అవగాహన కల్పిస్తున్న ఎస్సై

మహబూబాబాద్ అర్బన్: డీసీఎం, లారీలు ఓవర్ లోడ్‌తలో అతివేగంతో వెళ్తే ప్రమాదాలు జరుగుతాయని జిల్లా రవాణా శాఖ అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సాయిచరణ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని తొర్రూర్ బస్టాండ్ సెంటర్‌లో లైట్స్ గూడ్స్ వెహికల్స్ డ్రైవర్లకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు పాటించాలని జిల్లా రవాణా శాఖ అధికారులు సోమవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డ్రైవర్ల లక్ష్మయ్య, శ్రీను, వాసు, బాలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గార్ల: ఎస్పీ ఆదేశాల మేరకు గార్ల పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సోమవారం గార్ల పురవీధుల్లో పోలీసులు హెల్మెట్ ధరించి రోడ్డు భద్రతా మాసోత్సవాలు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఉద్దేశించి ఎస్సై ఎస్‌కె రియాజ్‌పాషా మాట్లాడారు. వాహనదారులు డ్రైవింగ్ చేసే సమయంలో విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏఎస్సై రవీందర్, హెడ్ కానిస్టేబుళ్లు శ్యామ్, తిరుమల్‌రావు, కానిస్టేబుళ్లు సుధాకర్, రామనర్సయ్య, శ్రీను, సిరాజ్, రాము పాల్గొన్నారు.

నెల్లికుదురు: ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తు హెల్మెట్ ధరించి ప్రమాదాలను అరికట్టాలని ఎస్సై చిర్ర రమేశ్ బాబు వాహనదారులకు సూచించారు. ఈనెల 31 వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ రహదారుల రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రంలో వాహనదారులతో కలిసి హెల్మెట్ ధరించి అవగాహన ర్యాలీ నిర్వహించారు.

మనువాదుల కుట్రలను తిప్పికొట్టాలి

- మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్



మాట్లాడుతున్న పిల్లి సుధాకర్

నెహ్రూసెంటర్: ఎస్సీ వర్గీకరణపై మనువాదుల కుట్రలను మాలమహానాడు తిప్పికొట్టాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ అన్నారు. జిల్లా కేంద్రంలో సంఘ జిల్లా కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణపై తోచినట్లుగా మాట్లాడుతున్నారని, శాస్త్రీయంగా వర్గీకరణ చేపట్టాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా మాలమహానాడు ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర దిగ్విజయం కావడంలో పిల్లి సుధాకర్‌ను ఆత్మీయంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దార కుమార్, బెజ్జం ఐలయ్య, జయపాల్, భరత్, ప్రేమ్‌కుమార్, మహేష్, అలయ్య, జానీ, తిరుపతి పాల్గొన్నారు.